క్లుప్తంగా

మద్ది ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారి ఉత్సవ మూర్తితో క్షేత్రంలో ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేదాంతం వెంకటాచార్యులు స్వామివారికి తమలపాకులతో పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదాయం రూ: 1,81,147 వచ్చిందని, 1300 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ ఈవో ఆకుల కొండల రావు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు మల్నీడి బాబి, ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

సినీ నటుడు కృష్ణ జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం ముత్యాలమ్మ ఆలయం వద్ద మజ్జిగను పంపిణీ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : సినీ నటుడు, సూపర్‌స్టార్ కృష్ణ 81వ జయంతి వేడుకలను జంగారెడ్డిగూడెం మురళీకృష్ణ మహేష్ యువసేన బవిరిశెట్టి మురళీకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కృష్ణ చలివేంద్రం వద్ద మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. బుధవారం స్థానిక వంద పడకల గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకి, రోగి బంధువులకి అన్నదానం, జూన్ 1న గోవులకి మేత, వీధి కుక్కలకు పాలు, బన్ను, బిస్కెట్స్, ఆహారం, అలాగే కొత్తపల్లిలో అడవుల్లో నివసిస్తున్న కోతులకు అరటి పళ్ళు, జామకాయలు, వేరుశనగపప్పు అందజేస్తామని బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మహేష్ యువసేన సభ్యులు ఎస్.పవన్, ఎస్.ప్రశాంత్, ఎంబీ శ్రీను, సూర్య, సీతారాం భాష, ఎం.నాగబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాదాలమ్మ వార్షికోత్సవం



పాదాలమ్మకు చీర, సారె సమర్పిస్తున్న మత్స్యకార మహిళలు

కొయ్యలగూడెం: మత్స్యకారుల పేటలో (అశోక్ నగర్) కొలువైన శ్రీ పాదాలమ్మ అమ్మవారి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల ఇలవేల్పుగా కొలవబడే అమ్మవారికి మత్స్యకార మహిళలు చీర సారే సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని ఈ సందర్భంగా విశేష అలంకరణతో ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు. వేప తోరణాలతో చలువ పందిళ్లు నిర్మించారు. మధ్యాహ్నం నుంచి అన్న సమారాధన నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉత్సవంలో పాల్గొన్నారు. కాగా పొంగుటూరు గ్రామ దేవత గంగానమ్మ జాతర మహోత్సవాలలో భాగంగా బుధవారం జబర్దస్త్ ఫేం హైపర్ ఆది బృందం ప్రత్యేక షోలు నిర్వహించనుంది.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : అదనపు కట్నం తీసుకురావాలని తన భర్త వేధిస్తున్నాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జంగారెడ్డిగూడెంకు చెందిన దొడ్డి నవీన్‌తో, పట్టణానికే చెందిన దీపికతో రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప ఉంది. ఇటీవల కాలంలో అధిక కట్నం తీసుకురావాలని భర్త దీపికను వేధిస్తున్నాడని, ఈ క్రమంలో ఈ నెల 29న ఇనుపరాడ్‌తో కొట్టి గాయపర్చాడని, తలకు తీవ్రగాయమైన ఆమెను కుటుంబసభ్యులు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దౌర్జన్యంపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన నేరంపై మంగళవారం ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ ఎస్.ఉమామహేశ్వరరావు తెలిపారు. గత డిసెంబర్ 30న కొండూరి సీతాకుమారి ఇంట్లో ఉండగా, కొనకళ్ల రాంబాబు, కొనకళ్ల సుధాకర్, కొనకళ్ల శ్రీనివాస్ మరో నలుగురు వ్యక్తులు సీతాకుమారి ఇంట్లోకి ప్రవేశించి వస్తువులను ధ్వంసచేశారన్నారు. ఇల్లు ఖాళీ చేయకపోతే చంపుతామని బెదిరించారని సీతాకుమారి ఫిర్యాదులో పేర్కొందన్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

జనరంజక పాలనకు నాలుగేళ్లు

వాడవాడలా వైఎస్సార్ సీపీ శ్రేణుల సంబరాలు



ద్వారకాతిరుమల : విజయోత్సవంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



చింతలపూడి : కేక్ కట్ చేసి ప్రసంగిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

ద్వారకాతిరుమల : జగనన్న జనరంజక పాలనకు పునాదిపడి సరిగ్గా నాలుగేళ్ళయ్యిందని, చంద్రబాబు దుర్మార్గపు పాలనకు ప్రజలు సమాధి కట్టింది కూడా ఆరోజేనని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లయిన సందర్భంగా ద్వారకాతిరుమల కాపు కల్యాణ మండపంలో గోపాలపురం నియోజకవర్గ స్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు మంగళవారం సంబరాలను జరిపారు. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించింది తమ ప్రభుత్వమేనన్నారు.

మేనిఫెస్టో కూడా కాపీనే..

ఏపీ, కర్ణాటక పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి మేనిఫెస్టో తయారు చేశారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఎద్దేవా చేశారు. ఈ మేనిఫెస్టో పేరుతో ప్రజలను ఏమార్చేందుకు బాబు మరోసారి ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, ద్వారకాతిరుమల, గోపాలపురం, నల్లజర్ల ఎంపీపీలు బొండాడ మోహిని, ఉండవల్లి సత్యన్నారాయణ, బంకా విజయలక్ష్మి, జెడ్పీటీసీలు చిగురుపల్లి శామ్యూల్, పొట్టి స్వర్ణలత, ముప్పిడి లక్ష్మి, కాకులపాటి లలిత, పార్టీ కన్వీనర్లు ప్రతాపనేని వాసు, పోతిరెడ్డి నాగరాజు, కూచిపూడి సతీష్, గగ్గర శ్రీనివాస్, సొసైటీ చైర్‌పర్సన్‌లు గోపా నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, చెరుకూరి ప్రసాదరావు, భోగరాజు చిన్ని, కారుమంచి రమేష్, పెండ్యాల హరేరామకృష్ణ, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, బంకా అప్పారావు, ఆచంట అనసూయ, తొమ్మండ్రు రమేష్, పెనుమాక వెంకటరత్నం, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే

చింతలపూడి : చింతలపూడి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. పేదలకు దుప్పట్లు, నూతన వస్త్రాలను పంచిపెట్టారు. పాత బస్టాండ్ సెంటర్‌లో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పందు జగదీష్, జంగారెడ్డిగూడెం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, శాంతారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎం.సాయిబాబు, సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్బారావు, అలవాలబాబు, చుండూరి నాగేశ్వరరావు, సాయిరాజు, వైస్ ఎంపీపీలు ఎస్.వరలక్ష్మి, గుత్తా కిషోర్, మాజీ జెడ్పీటీసీ చేపూరి ఖాదర్‌బాబు, సర్పంచ్‌లు కె.యువరాజు, యడ్ల మోహన్‌రావు, గాయం మల్లీశ్వరి, సత్యరాజ్, గురజాల పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో సంబరాలు

టి.నరసాపురం : వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా టి.నరసాపురంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవరపల్లి సీతారామ ప్రసాద్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కన్నం సర్వేశ్వరరావు, ఎంపీటీసీ నార్లపాటి వెంకట్రావు, నల్లూరి శ్రీనివాస్, మాదంశెట్టి మల్లికార్జునరావు, వేముల రాంబాబు, మోదుగు సుధాకర్, జి.శ్రీను, కనిపెడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాజవరంలో సంబరాలు

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాజవరంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీటీసీ శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మరో మారు జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యం అన్నారు. జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, గ్రామ కన్వీనర్ శ్రీరంగం విశ్వనాథం, ఎంపీటీసీ కొండేపాడి చింతయ్య, మాజీ సర్పంచ్ పాముల నాగముని స్వామి, గంగవరం గ్రామ కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ, ఎస్‌కే మస్తాన్, టి.వెంకటరెడ్డి, తాతారావు, అనంతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ సీఎం కావడం ఖాయం

కుకునూరు : దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధిప్రదేశ్‌గా మార్చి పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికలలో మరలా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొచ్చర్లపాటి నరసింహారాజు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కుక్కునూరు ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాదిరాజు వెంకన్నబాబు, కొచ్చర్లపాటి కృష్ణంరాజు, రావు వినోద్, అయితా కోటేశ్వరరావు, మల్లెల చంటినాయుడు, సూర్ల రాము, షేక్ మీరావలి, రాయి సత్యనారాయణ, ముకరాల హరీష్, కుకునూరు ప్రసాద్, ఊట్కూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్మాత జగన్

పోలవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్మాతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ అన్నారు. పోలవరం పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సంబరాలు నిర్వహించారు. తొలుత దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం జగనన్న విజయబావుటా ఎగురవేసి రెండోసారి సీఎం అవుతారని పేర్కొన్నారు. ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వలంటీర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చేతల్లో చూపిన సీఎం జగన్



కామవరపుకోట : జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బుట్టాయగూడెం : జీలుగుమిల్లిలో కేక్ కట్ చేస్తూ..

బుట్టాయగూడెం : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని చేతల్లో చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని దొరమామిడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. జెడ్పీటీసీ మొడియం రామతులసీ, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తెల్లం రాముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, చింతలపూడి వెంకట నారాయణ, కాలింగి వెంకటేశ్వరరావు, సోయం వెంకట రామయ్య, సర్పంచులు కె. వెంకటేశ్వరరావు, జోడే సత్యదుర్గ ప్రసాద్, నాయకులు అనుపోజు మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో...

జీలుగుమిల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, సొసైటీ అధ్యక్షుడు గంటసాల గాంధీ, నాయకులు వనమా రామకృష్ణ, చిట్టిబొమ్మ శ్రీను, కెక్కిరాల రాము, చక్రి, కొప్పుల సత్యనారాయణ, కొప్పుల రాంపండు, బూరుగు ప్రేమ్‌కుమార్, పైదా వెంకటేశ్వరరావు, బొంతు రవితేజ, వెంకట్, నాగేశ్వరరావు, రాఘవులు, బాషా, గణపతి, ప్రసాద్, రామకృష్ణ, పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కామవరపుకోట : తడికలపూడిలో జెడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ మరలా రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని, ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండి వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోలా విష్ణు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగరాజు, కొలుసు రాఘవేంద్ర, కొండపల్లి సుబ్బారావు, సెక్రటరీ సత్యనారాయణ, కొండపల్లి ధర్మరాజు, సచివాలయం వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజా సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ పెట్రోల్ బంకు ఆవరణలో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ సాయినా కనకరాజు అధ్యక్షతన కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘ డైరెక్టర్ చిక్కుల శ్రీను, ఎంపీటీసీలు తంశెట్టి గిరిజ, బొల్లు వెంకట సత్యనారాయణ, కనుమూరు అంజిరెడ్డి, బొప్పన చైతన్య, ఎస్‌కే కరిముల్లా, బూరుగు శ్రీను, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహనరావు, కామవరపుకోట ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.



పోలవరం : పార్టీ సంబరాల్లో కేక్ తినిపిస్తూ..



టి.నరసాపురం : పార్టీ సంబరాల్లో పాల్గొన్న నాయకులు



కొయ్యలగూడెం : రాజవరంలో కేక్ కట్ చేస్తున్న మహిళా నేతలు



కుక్కునూరు : కేక్ కట్ చేస్తున్న పార్టీ నేతలు

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం : బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం 8వ సచివాలయం పరిధిలోని 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ లోకవరపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, అనేక పథకాల అమలు ద్వారా పేదల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా తమకు అందుతున్నాయని ప్రజలు సంతోషంగా చెబుతూ జగనన్న పాలన మెచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, సొసైటీ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ మేక సుబ్రహ్మణ్యం, చిటికెల అచ్యుత రామయ్య, సంకు సురేష్, ఉగ్గం ప్రసాద్, తడికమళ్ల మురళి, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ తాతకుంట్ల రవికుమార్, కమిషనర్ పి.భవానీప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించాలి



టి.నరసాపురంలో బాలికా విద్యపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

టి.నరసాపురం : బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి అన్నారు. టి.నరసాపురంలో ఆడపిల్లలను రక్షించు, ఆడపిల్లలను చదివించు నినాదంతో బాలికా విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో లక్ష్మి మాట్లాడుతూ లింగ వివక్షత, అసమానతలు వంటివి రూపుమాపాలంటే బాలికా విద్యను ప్రోత్సహించడం ఒక్కటే మార్గమన్నారు. కుటుంబాన్ని చక్కదిద్దే గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించే మహిళకు విద్య చాలా అవసరం అన్నారు. చిన్ననాటి నుంచే బాలికలను విద్యలో ప్రోత్సహించి, భారతావనికి మెరుగైన మహిళా శక్తిని అందించాలన్నారు. బాలికలకు పౌష్టికాహారం అందించాలని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జంగారెడ్డిగూడెం : పురపాలక సంఘం పరిధిలో సేవలు అందించేందుకు గాను ఆసక్తి ఉన్న యువత నుంచి వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతీ యువకులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెండు వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని బీసీ–డి (మహిళ)కు కేటాయించినట్లు చెప్పారు. జూన్ 2వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఎంపికైన అభ్యర్థులు జూన్ 6వ తేదీ నుంచి విధులకు హాజరు కావాలన్నారు. వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం : అర్హత గల ప్రతి గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని దొరమామిడిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ గత 145 రోజులుగా పోలవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నట్లు పలువురు లబ్ధిదారులు చెబుతుండడం సంతోషదాయకమన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసీ, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తెల్లం రాముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, చింతలపూడి వెంకట నారాయణ(బొండు బాబు) కాలింగి వెంకటేశ్వరరావు, సోయం వెంకట రామయ్య, సర్పంచులు కె.వెంకటేశ్వరరావు, జోడే సత్యదుర్గ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ ఎస్.శారాశాంతి, ఎంఈఓ టి.బాబూరావు, ఏఈ మురళీకృష్ణ, కార్యదర్శి బుజ్జమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



కుక్కునూరులో సీఐటీయూ జెండా ఎగరవేసిన నాయకులు

కుక్కునూరు : ఐక్య పోరాట నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణకై సీఐటీయూ పోరాడుతుందని సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో సీఐటీయూ జెండాను ఎగురేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపకుంటే కార్మికులకు భవిష్యత్తు ఉండదని, కార్మికులంతా ఐక్యంగా ప్రజా వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు కుంజ నాగలక్ష్మి, ఉపాధ్యక్షులు షేక్ వలిపాషా, కార్మికులు తిరోజుల సురేష్, గోలి సికెందర్, షేక్ సలీమ్ పాషా, కణితి మంగ, గ్రేసి, కారం రాధ, కదారి తిరపతయ్య పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు మండలంలో పలుచోట్ల జిల్లా ఉపాధ్యక్షుడు శుక్ల బోయిన రాంబాబు ఆధ్వర్యంలో పలుచోట్ల నిర్వహించారు. కొయ్యలగూడెంలో మెయిన్ సెంటర్, బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్, సీఐటీయూ కార్యాలయం వద్ద కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీ చేపట్టారు. చెరుకూరి మరిడియ్య, కె.సీతారాముడు, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కరటూరి రాజు, ఎస్.శివకుమార్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ డి.హైమావతి, సింహాచలం, షేక్ బాబ్జి, పిల్లా తమ్మారావు, వంకా దుర్గారావు, ముళ్ళపూడి సురేష్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తరపున ఎస్‌కే నూర్జహాన్, జయ, నాగవేణి, శ్రీదేవి, మరియమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.